బూరుగు, చిన్నకోనెల భూముల అవకతవకలపై ఎస్టీ కమిషన్ విచారణ

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండలంలోని రొంపల్లి పంచాయతీ గిరిశిఖర గ్రామాలైనటువంటి బూరుగు, చిన్నకోనెల గ్రామాల్లో గిరి జనుల భూముల రికార్డుల తారు మారు పై రాష్ట్ర ఎస్టీ కమిషన్ మంగళవారం విచారణ చేపట్టింది. తమ ప్రమేయం లేకుండానే భూస్వాములు రుణాల పేరిట పట్టాలు కాజేసి భూముల రికార్డులను తారుమారు చేశారని దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని స్థానిక గిరిజనులు ఇటీవల మోకాళ్లపై ఎస్టీ కమిషన్‌ని వేడుకున్నారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు మంగళవారం సాయంత్రం బూరుగు గ్రామాన్ని నేరుగా సందర్శించి స్థానిక గిరిజనులతో మాట్లా డారు. మారుమూల ప్రాంతమైన బూరుగు గ్రామంలో పర్యటించి గిరిజనుల గోడు విన్నారు. మాయ మాటలు చెప్పి రుణాలు ఇప్పిస్తామని పట్టాలు తీసుకుని వెళ్లి భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని బూరుగు చిన్నకోనెల గ్రామాల్లో దాదాపు 120 ఎకరాల భూమిని రికార్డులు తారుమారు చేసి భూస్వాముల పేరిట మార్చుకున్నారని స్థానిక గిరిజనలు ఆయనకు వివరించారు. రిజిస్ట్రేషన్ జరిగిన తీరును తహశీల్దార్ రాంబాయిని అడిగి తెలుసుకున్న డా.కుంభారవిబాబు ఈ వ్యవహారం అంతా అవకతవకలకు ఆస్కారం ఇచ్చే విధంగా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు 15 రోజుల్లోగా సమగ్ర దర్యాప్తు నివేదికను జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్టీ కమిషన్‌కి అందజేయాలని తహసిల్దార్ రాంబాయికి ఆదేశించారు. గిరిజనుల పక్షాన ఎస్టీ కమిషన్ నిలబడుతుందని ఈ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడిన భూస్వాములు రెవెన్యూ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే విధంగా ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. బూరుగు గ్రామంలో గిరిజనుల ఇళ్లను స్వయంగా పరిశీలించి వారి దీనస్థితిని తెలుసుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ చలించిపోయారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల పక్షాన రాష్ట్ర ఎస్.టి. కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి, అనంతగిరి ఎంపిపి నీలవేణి, చిలకలగడ్డ ఎంపీటీసీ మిథుల, చిలకలగడ్డ సర్పంచ్ అప్పారావు, గుమ్మకోట సర్పంచ్ పాంగి అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, అరకులోయ అనంతగిరి, డుంబ్రిగుడ వైఎస్ఆర్సిపి నాయకులు పాంగి చిన్నారావు, విజయ్ కుమార్, సమర్ది భాస్కరరావు, డుంబ్రిగుడ మండల పిఏసిఎస్ చైర్మన్ బురిడి కొములు నాయుడు, వైఎస్సార్ సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : 2024 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ గారి ఆధ్వర్యంలో అధిష్టానం పిలుపు మేరకు వైఎస్సార్ పార్టీ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు, పార్టీ కన్వీనర్లు, గృహసారధులు కార్యకర్తలు, పార్టీ కుటుం సభ్యులతో బుధవారం నక్కపల్లిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లా డుతూ 2024 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మో హన్‌రెడ్డి చేసుకోవడం మన నియోజకవర్గ ఎమ్మెల్యేని గెలిపించడం కోసం మండలం అందరు కలిసికట్టుగా పనిచేయాలని, అందరితోనే కలిసి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ వారంలో జరగబోయే జగనన్నే మనం నమ్మకం కార్యక్రమానికి మండలంలో ఉన్న గ్రామ సర్పంచులు, ఎంపిటీసిలు మండల పార్టీ కార్యకర్తలను గృహ సారధులు గ్రామ కన్వీనర్లు మండల కన్వీనర్లు అందరు ఉప్మాక వెంకటేశ్వరస్వామి వద్దకు రావాలని, జగనన్నే నమ్మకం కార్యక్రమం అందరు కలిసినట్టుగా చేయాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపిపి ఏనుగురత్నం, వైఎస్ ఎంపిపి వీసం నానాజీ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

విశాలాంధ్ర - మల్కాపురం : 63వ వార్డు కాకర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు మరియు చాపలు వితరణ చేసిన హెచ్పీసీఎల్ ఉద్యోగస్తులు పివి రమణ అరుణ దంపతులు మీరు అంగన్వాడీ కేంద్రంలో ఉన్న బాలింతలకు గర్భిణీలకు చిన్నారులకు ఈ వితరణ సేవా భాగం చేసినారు టీచర్ భవాని వెంకటలక్ష్మి స్థానిక నాయకులు దళిత హక్కుల పోరాట సమితి విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల రాంబాబు మరియు సిద్ధార్థ మరియు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సంక్షేమ పాలనపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - ఆనందపురం : టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బాలరాజు గడప గడపకు జగనన్న నీవే మా నమ్మకం మండలంలో ఆనందపురం గ్రామ పంచాయతీలో భాగంగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బాలరాజు, భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, గడప గడపకు వెళ్ళి లబ్దిదారు లను కలిసి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన పై అవగాహన కల్పిస్తూ జగనన్న అందించిన కిట్టు ను లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు జగన్మోహన్ రెడ్డి పాలనపై మహిళలు చాలా సంతృప్తితో సంతోషం గా ఉన్నామని ప్రభుత్వ కార్యాలయాలు తిరిగ కుండా నేరుగా వాలంటీర్ల ద్వారా నాయకులు సిఫార్స్ లు గాని ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా గడప వద్దకే అందిస్తున్నారని మళ్ళీ జగనే రావాలి కావాలని కోరడంతో గడప గడప లో ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందనకు వైసిపి శ్రేణులు ఆనందంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు ,గృహసారథులు వాలంటీర్లు, ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి నిర్మాణాలలో పక్కా నాణ్యతలు పాటించండి

విశాలాంధ్ర బ్యూరో - అల్లూరి జిల్లా : జల్ జీవన్ మిషన్‌లో చేపట్టిన తాగునీటి పథకాల నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో తాగునీటి పథకాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులు, మోటార్లు, ఇతర సామగ్రి కొనుగోలు మంచి నాణ్యతలు పాటించాలని సూచించారు. తాగునీటి పథకం నిర్మాణం పూర్తయ్యాక గ్రామస్తుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. నీటి సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అన్నారు. విద్యుత్ సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 3288 స్కీములకు పనులు జరుగుతున్నాయని అన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంజూరైన తాగు నీటి పథకాలను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమా వేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలాకృష్ణ, పాడేరు డి.ఇ.జి.వి.ఎస్. ప్రకాష్, అనం తగిరి డి.ఇ.ఎం. జయరామ్, 11 మండలాల ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార భేరిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి మల్కాపురం సిపిఐ గ్రామ మండలిలో మల్కాపురం శాఖ సమావేశం మరియు గాంధీ గ్రామ్ శాఖ సమావేశం రెండు శాఖలు కలిపి బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మల్కాపురం శాఖ కార్యదర్శి జిరామకృష్ణ శాఖ కార్యదర్శి డి మధుసూదన్ రావు అధ్యక్షతతో జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంద్రేగుల సత్యాంజనేయ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రాక్షస పాలన మోడీని గద్దింపండి దేశాన్ని కాపాడండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం అన్యాయం బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధా నాలను తిప్పికొట్టాలన్నారు. ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ప్రచార బేరి జరుగుతుంది. ఈ ప్రచార బేరిలో వామపక్ష పార్టీల కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు పోతిన రాము నూనెలు సూరిబాబు సత్యానందరావు వై కనకరాజు జి సురేష్ ఈ వలసన్న బి హరినాథ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యూహాలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో ములకలాపల్లి గ్రామంలో ఉన్న మైహెూమ్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు ఈ నెల 12 నుండి 15వ వరకు మైహెూమ్ గ్రూప్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతుల చేతుల మీదుగా జరగనున్న శ్రీ శ్రీ శ్రీ వ్యూహాలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11 వ బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవములో భాగంగా మొదటి రోజైన బుధవారం నాడు సాయంత్రం గం.6:30లకు యాగశాలను ప్రారంభించినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్(వర్క్స్) వి.హెచ్.చౌదరి తెలియజేశారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని రైతులు సాగుబడిని పెంచాలని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సూచించారు. సింగన్న దొర పాలెంలో రైతులకు అవగాహన కలిగించారు. వ్యవసాయంపై ఆసక్తి లేక పోవడానికి కారణాన్ని వివరించారు. సాగులో యంత్రాల కొరత, తెగుళ్ల సమస్యలు ,నీటి కాలుష్యం, అధిక సాగు ఖర్చు, కూలీల కొరత లాంటి సమస్యలను గుర్తించినట్లు విద్యార్థులు తేజేశ్వరి, ఏ వందన, పుష్ప మంజరి, ఉమా, స్నేహలత రైతులకు తెలిపారు. వీటిని అధిగమించడానికి సంబంధిత రైతు సహకార సంఘాలతో అందుబాటులో ఉండి ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలని తెలిపారు.

పిడుగుపాటుకు గిరిజనుడి మృతి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో పిడుగుపాటుకు ఓ గిరిజనుడు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కండ్రుం గ్రామ పంచాయతీ పరిధిలోనున్న ఉజ్జంగి గ్రామనికి చెందిన వాంగి. జియో, డంబు అని గిరిజనులు గ్రామ సమీపంలోని ఉండగా ఒక్కసారిగా పిడుగు సంభవించడంతో జియో అని గిరిజనుడు అక్కడికక్కడే మృతిచెందగా డంబు పరిస్థితి విషమంగా ఉండడంతో గమనించిన గ్రామస్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడుని అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జిల్లా ఎస్పీగా కే.వీ. మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి జిల్లా నూతన సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా కే.వీ. మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనం, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఎస్పీగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత గౌతమి సాలి ఇప్పటివరకు ఇక్కడ ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ మధ్య జరిగిన బదిలీల్లో భాగంగా మురళీకృష్ణను అనకాపల్లి ఎస్పీగా ప్రభుత్వ నియమించింది. బాధ్యులు చేపట్టిన ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

ఐటీడీఏ పీవోగా వి.అభిషేక్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా వి.అభిషేక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజల శ్రేయస్సు కోసం ప్రాంత అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని గిరిజనులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు తనకు ఈ బాధ్యత అప్పగించడం గిరిజనులకు సేవ చేయడం తన భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతా ధికారులు తనకిచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించి గిరిజనుల మననలు పొందాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఇక్కడే సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా నన్ను నియమిస్తూ అదనపు బాధ్యతగా సబ్ కలెక్టర్ కూడా తనకే అప్పగించారని అన్నారు. అనంతరం ఐటీడీఏ వద్ద ఉన్న బృందావనంలో మొక్కను నాటారు. పలువురు అధికారులు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల

విశాలాంధ్ర - కొమ్మాది : ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తారీకు వరకు సీపీఎం, సీపీఐ పార్టీలు దేశ వ్యాప్తంగా ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీల మధురవాడ జోన్ కార్యదర్శులు డి.అప్పలరాజు, వి.సత్యనారాయణ తెలియజేశారు. ఇందు భాగాంగా బుధవారం సీపీఐ మధురవాడ కార్యాలయం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతి రేకా విధానాలు, ప్రజల పై భారాలు,దేశ సంపద లూటీ చేయడాన్ని వ్యతిరేకించడంతో పాటు రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని ప్రజలతో చర్చించనున్నట్లు చెలియ జేశారు.వీటితో పాటు స్థానిక సమస్యలు పరిష్కారంకు ప్రజలను కదిలించే విధంగా కృషి చేస్తామని అన్నారు. మన దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలు కాపాడు కోవడం కోసం ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యమంలో సీపీఐ నాయకులు ఎండీ.బేగం, పి వెంకన్న, వి.సన్నిపాత్రుడు, సీపీఎం నాయకులు పి.రజు కుమర్, సిహెచ్ శేషు బాబు, డి.తులసి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రచారం చేయడం తప్ప...అభివృద్ధి శూన్యం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం : గొలుగొండ మండలం గొలుగొండ వీరభద్ర గుడి వద్ద సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా ప్రజాధనాన్ని రంగులు మార్చడం, కరపత్రాలు ప్రచారం చేయడం తప్ప పంచాయితీ నిధులు గండి పెడుతూ పంచాయతీ అభివృద్ధి పనులుకు పూర్తి వైఫల్యం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని భారత రాజ్యాంగ చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని రాష్ట్ర ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీలు రాష్ట్ర సమితి పిలుపు మేరకు నెలరోజుల పాటు కరపత్రాలతో ప్రచారం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మేకా సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి మేకా భాస్కర్ రావు, ఏఐవైఎఫ్ జి. రాధాకృష్ణ, అప్పలనాయుడు, బాబులు దొర, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి సూర్యకుమారి దంపతులు, విజయ నగరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి ఎం. సూర్యకళ, విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, విజయనగరం జిల్లా నూతన కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా, గోపాలపట్నం పోలీస్ అధికారులు, సిబ్బంది తదితర ప్రముఖులకు ఈ.ఓ వి. త్రినాధరావు, ఏఈఓ వై శ్రీనివాసరావు పూలమాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని తమ తమ గోత్ర నామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితుల ఆశీర్వచనం పలికారు. ఈ. ఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పిదప నగర పోలీస్ కమిషనర్ విలేఖరులతో మాట్లాడుతూ 2016-17 లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించామని, ఆ సింహాద్రి అప్పన్న దయవలన తిరిగి కమిషనర్ గా వచ్చామన్నారు. నగర ప్రజల రక్షణ కోసం ఇప్పుడున్న టెక్నాజీ తో పాటు మా సిబ్బందిని ఉపయోగించి నగరంలో ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా ఉండేలా దీవించమని అప్పన్నస్వామిని కోరుకున్నాను అన్నారు.

4864 మందికి ఈబీసీ నేస్తం..రూ.7.29 కోట్ల చెక్కులు అందజేత

విశాలాంధ్ర - నర్సీపట్నం : జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన, అగ్రవర్ణాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు, రెండో విడత ఈబిసి నేస్తం విడుదల చేశారు. ఈ పథకంలో భాగంగా ఒక్కొక్కరికీ రూ.15 వేలు చొప్పున 4,864 మందికి రూ.860.70 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అందజేశారు. నర్సీపట్నంలో ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో రెండో విడత ఈబిసి నేస్తం కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, మహిళలకు జిల్లా కలెక్టర్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి జయరాం, జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి జి.పెంటోజీరావు, బీసీ సంక్షేమ శాఖ డిడి కే.రాజేశ్వరి, రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు, ఎంపీపీ ఎస్.రాజేశ్వరి, ఎంపీడీవో జయ మాధవి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పినగాడి రోడ్డుకు మంత్రి అమర్, ఎమ్మెల్యే అదీప్ శంఖుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని ముఖ్యమైన రహదారుల్లో ఒకటైన వేపగుంట నుండి పినగాడి రోడ్డుకు మంత్రి గుడివాడ అమర్నాద్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డిఅదీప్ రాజ్ బుధవారం ఉదయం శంఖుస్థాపన చేసారు. చాలా కాలంగా శిధిలమైన ఈ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే అదీప్ రాజ్ అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వానికి నివేదించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వం 13.92 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యే అదీప్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ.. సబ్బవరం, చోడవరం, దేవరాపల్లి, పాడేరు సహా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఎక్కువగా వేపగుంట, పినగాడి మార్గం గుండా ప్రయాణం చేస్తుంటారని, కొన్ని అనివార్య కారణాల వలన రోడ్ల పునఃనిర్మాణం ఆలస్యం అయిందని, వీలైనంత త్వరిత గతిన రహదారిని నిర్మించి అందరికి అందుబాటులోకి తేనున్నామన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ప్రభుత్వం పోరాటం చేస్తుందని మంత్రి అమర్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రైవేటీకరణకు మద్దతు పలుకుతోంది కాబట్టే బిడ్లో పాల్గొంటుందని ఎద్దేవా చేసారు. కార్యక్రమంలో వైసీపీ నాయుకులు అన్నంరెడ్డి అజయ్ రాజ్ ఖైలపూడి భగవాన్ జైరామ్, ఆదిరెడ్డి మురళి, నక్కా కనకరాజు, మెంటి మహేశ్ పాల్గొన్నారు.

నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన త్రివిక్రమ్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా సీఎం త్రివిక్రమ్ వర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిఐడిఐసి గా బదిలీ అయినా సిహెచ్. శ్రీకాంత్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సిపి మాట్లాడుతూ విశాఖ నగరం ప్రశాంతమైన నగరంగా రూపు దిద్దుకుందని, గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో పరిసర ప్రాంతాలన్నీ అవగాహన ఉన్నాయని, గంజాయి, మాదక ద్రవ్యాలు శాంతి భద్రతలు కాపాడడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఫ్రెండ్లీ పోలీస్ గా విధులు నిర్వహించి, సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ట్రాఫిక్, క్రైమ్ నిర్మూలనకు చర్యలు చేపడతామని అన్నారు . ఎప్పటిలాగే ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన కేసులును త్వరితగతిన ప్రజలుకు న్యాయం చేసేవిధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. కేసులును చేధించడం లోను, గంజాయి నిర్మూలన లోను, శాంతి భద్రత కాపాడడం లోను సిబ్బంది చూపిన చొరవ మరువ లేనిదని అన్నారు. నూతన సీపీ త్రివిక్రమ్ వర్మ కూడా ఇదే తరహాలో సిబ్బంది సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన త్రివిక్రమ్ వర్మ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

చోడవరం పరిసర గ్రామాల్లో కరోనా విలయ తాండవం

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని జన్నవరం గ్రామంలో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్నట్లు ప్రభుత్వాసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ నెల 9 న సింగపూర్ నుండి వచ్చిన ఓ వ్యక్తి (33) కి, వారి భార్య, కుటుంబ సభ్యులు కరోనా బారిన పడ్డారన్నారు. సింగపూర్ నుండి వచ్చిన వారిని క్వారంటీన్ లో వుంచగా మిగిలిన వారిని హెూమ్ క్వారంటిన్ లో వుంచి వైద్య సిబ్బంది చే మందులు సరఫరా చేస్తున్నామన్నారు. విదేశాల నుండి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆరోగ్యం పట్ల ప్రజలందరూ శ్రద్ధ తీసుకోవాలి అని గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దమయంతి సూచించారు.

ట్రాన్స్ ఫార్మర్ మార్చొద్దని వినతి ఏఈకి వినతి

విశాలాంధ్ర - పరవాడ : ఇళ్ల మధ్యలోకి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మార్చవద్దని జీవీఎంసీ 79వ వార్డు పరిధి శ్రీరంగనగర్ కాలనీ వాసులు ఏపీఈపీడీసీఎల్ అదికారులను కోరారు. ఈ మేరకు జెర్రిపోతుల అప్పారావు బుధవారం లంకెలపాలెం సెక్షన్ ఏఈకి స్థానికుల సంతకాలతో కూడిన వినతి వత్రం అందజేసారు. కొందరు ప్రమేయంతో జనావాసాలు లేని చోటనున్న ఎస్ఎస్ 18 నెంబరు గల ట్రాన్స్ ఫార్మర్‌ను సమీపంలోనే ఇళ్ల మధ్యలోకి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులు నిలుపుదల చేసి అక్కడే ఉంచాలని కోరారు. ఇళ్ల మధ్యలోకి మార్చడం వలన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. విషయం తెలిసిన దగ్గర నుంచి కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారని అప్పారావు ఏఈకి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఏఈ విషయాన్ని అధికారులతో చర్చించి ట్రాన్స్ పార్మర్ షిఫ్టింగ్‌ను నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : జాతీయ రహదారి పై మండలంలోని నామవరం గ్రామం వద్ద లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం నామవరం గ్రామానికి చెందిన ఇసరపు సూర్యారావు (81) టీ టైమ్ వద్ద ఉండగా తుని నుంచి నక్కపల్లి వైపు వేగంగా వెళ్తున్న లారీ టీ టైం వద్ద ఆగి ఉన్న కారుని ఢీ కొట్టి అదుపు తప్పి కొంత దూరంలో రోడ్డు పై నిలబడి ఉన్న ఇసరపు సూర్యారావును ఢీకొంది. ఈ ప్రమాదంలో సూర్యారావు తల నుజ్జు నుజ్జు కావడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుడు సోదరుడు ఇసరపు తాతారావు ఫిర్యాదు మేరకు అడిషనల్ ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నాతవరం : 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం రాత్రి నాతవరం మండలం మన్యపురట్ల గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై, ఇతర టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని, ప్రజలు దీనిని గమనిస్తున్నారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పనున్నారన్నారు. నాశిరకం మద్యం అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఎక్కడ చూసినా గోతలులు పడిన రోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ గెలిపించుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. అనంతరం వనమిన మహేశ్వరరావు కుటుంబ సభ్యులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, అనకాపల్లి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారాం, పార్లమెంటు జనరల్ సెక్రటరీ జనరల్ సెక్రటరీ కొండ్రు మరిడియ్య, మండల తెలుగుదేశం పార్టీ సెక్రటరీ అప్పన విజయ్, మాజీ ఎంపీటీసీ కాసువు నూకరాజు, తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, సర్పంచ్లు లోకవరపు సతీష్ ,పైల రమేష్ నాయుడు, మండల యువ నాయకులు దేవాడ దొర, సతీష్, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పున్యమంతుల బాబ్జీ, గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్‌లు వనమిన సూర్యరావు, వీసం నూకరాజు, మాజీ ఎంపీటీసీ వీసం చిట్టిబాబు, దేవయ్య, అప్పన దివాణం, యూత్ సభ్యులు సర్వేస్ కుమార్,రాజు గణేష్, యూత్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాలాంధ్ర - అనకాపల్లి బ్యూరో : పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. జీవీఎంసీ 7వ జోన్ అనకాపల్లి పరిధి 84వ వార్డ్ లోని కోట్ని వీధిలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్, జీవీఎంసీ సంయుక్తంగా రూ. 110 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం మంత్రి అమర్నాథ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. మాట్లాడుతూ .ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి వార్డులో వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తున్నారని అన్నారు. సుమారు 6, 7 నెలల కిందట ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసి శంకుస్థాపన చేయటం ఆనందకరంగా ఉందని అన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం సుమారు 20,000 మందికి అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. ఏడు సచివాలయాలు పరిధిలోని ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇందులో 66 వైద్య పరీక్షలు, నూట ఒక్క రకాల మందులు అందుబాటులో ఉన్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు.

బిస్విపింగ్ మిషన్ కేటాయింపు ప్రారంభం

అనకాపల్లి జోన్ కు 15వ ఆర్థిక సంఘం నిధులతో 95 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్ ను మంత్రి అమర్నాథ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. కార్యక్రమాల్లో జిల్లా వైద్యశాఖ అధికారి బి. హేమంత్, జోనల్ కమిషనర్ వెంకట రమణ, కార్పొరేటర్ మందపాటి సునీత, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు జాజుల ప్రసన్నలక్ష్మి, జాజుల రమేష్, వైద్యులు రామమూర్తి, రత్నకుమారి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పలక రవి, యువజన విభాగం అధ్యక్షుడు జే.రమేష్, 84వ వార్డ్ ఇంచార్జ్ రాఘవ, వైయస్ఆర్సీపీ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిపార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

కొత్తూరు ఎర్ర చెరువు చుట్టూ నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ పనులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరిశీలించారు. నాణ్యతతో కూడిన వాకింగ్ ట్రాక్ ను నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం విజయవంతం చేయాలి

జాతర గోడ పత్రిక ఆవిష్కరించిన పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు మన్యం ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ గోడ పత్రికను పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం తో కలిసి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పోతురాజు బాలయ్య, పసుపులేటి వినాయక రావు, పెద్దిరెడ్ల బేతాళుడు ల ఆధ్వర్యంలో బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల ప్రజలు సహకరించాలన్నారు. జాతర మహోత్సవంలో ఎక్కడ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనూష దేవి, ఎంపిటిసి సభ్యులు దాసరి ధార లక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, ఉత్సవ కమిటీ సభ్యులు పైల శ్రీనివాస్, తాటిపాకల రమేష్, దాసరి మత్స్యరాజు, సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వమే తన అభిమాతం... రామన్న

విశాలాంధ్ర -పాడేరు : ఇవాళ వస్త్రమే తన అభిమతమని 2024లో ఎమ్మెల్యే అభ్యర్థి వంతల రామన్న పేర్కొన్నారు. జిల్లాలోని హుకుంపేట మండలం దుర్గం పంచాయతీ బియ్యంగరువు గ్రామంలో మర్రి వారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరురాలను ఆశీర్వదించిన ఆదివాసి ముద్దుబిడ్డ అందరి ఆప్తుడు మన యువ నేత వంతల రామన్న అభినందనలు తెలిపారు. అలాగే హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సోడా గ్రామంలో వంతాల తిల్లో మరణించడం జరిగిందని అది తెలిసి వెంటనే సోడా గ్రామంలో వెళ్లి మరణించిన కుటుంబానికి ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రంజిత్, సుశాంత్, సంతోష్, రాజు, ప్రసాద్, మోజెస్, శివ పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం భారతావనికి ఆదర్శం

విశాలాంధ్ర - చింతపల్లి : జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం భారతదేశానికి ఆదర్శమని అరకు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట సంక్షేమ పథకాలను శతశాతం అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. ఆ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు అందాయో లేదో, అందకపోతే ఏ కారణం చేత అందలేదో కారణాలు తెలుసుకొని ఆ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందే విధంగా తెలుసుకునే బృహత్తర పథకమే గడపగడపకు మన ప్రభుత్వం అన్నారు. క్రమంలో ప్రస్తుతం జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులంతా గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టడం వైకాపా అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయమని ఆయన కొనియాడారు. రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జీవీఎంసీ జోన్-4 స్టాండిరగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మళ్ల తులసీరాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) స్టాండిరగ్ కౌన్సిల్ న్యాయవాదులుగా 8జోన్లకు ఎనిమిది మంది న్యాయవాదుల్ని నియమిస్తూ కమిషనర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గత ఫిబ్రవరి 1న జరిగిన కౌన్సిల్ తీర్మానం ద్వారా జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు, కోర్టు కేసుల పరిష్కారానికి వీరంతా పని చేయాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో కమిషనర్ పేర్కొన్నారు. సంబంధిత వివరాల్ని జిల్లాలోని వివిధ కోర్టులతో పాటు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వివిధ విభాగాధిపతులకు వంపించామన్నారు. ఏడాది పాటు వీరంతా జీవీఎంసీలోని ఆయా జోన్లకు సంబంధించి పన్నులు, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, యూసీడీ, అడ్మినిస్ట్రేషన్, విద్యావిభాగం, ప్రధాన కార్యాలయాల లీగల్ వ్యవహారలు చూడాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా పలు పెండిరగ్ కేసులు పరిష్కారం కానున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే జీవీఎంసీ జోన్ 4 'ఎమ్మెస్సీ' న్యాయవాదిగా మళ్ల తులసీరాంను నియమించారు. 15ఏళ్లగా ఆయన న్యాయవాద వృత్తిలో ఉన్నారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్‌లో పలు హోదాల్లో పని చేశారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో ప్రావీణ్యం ఉంది. ఆయన నియామకంపై పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. సోముల రాంబాబు, జోన్-1, వై.చిన్నయ్యదొర, జోన్-2, అప్పారి వెంకట గిరి బాబు, జోన్-3, మళ్ల తులసీరాం, జోన్-4, యాగాటి వసంత కుమారి, జోన్-5, గాజుల వెంకట లక్ష్మి, జోన్-6, పి.సత్యనారాయణ మూర్తి, జోన్-7, వాగుపల్లి చిన్నారావు, జోన్-8 లకు నియమించారు.

ఎమ్మెల్యేను అడ్డగించిన గిరిజనులు

విశాలాంధ్ర - హుకుంపేట : బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి గత నెల 24న కేబినెట్ లో తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో ఆసరా పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ కార్యక్ర మంలో పాల్గొనేందుకు వచ్చిన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ను స్థానిక గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అడ్డగించారు. ఈ సందర్భంగా తక్షణమే దీనిపై మీ వైఖరిని తెలియజేసి, తీర్మానాన్ని వ్యతిరేకించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఆదివాసి మారుమూల ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం లేక సకాలంలో వైద్య సేవలు అందక గర్భిణీల డోలిమతలు ,శిశు మరణాలు జరుగుతూనే ఉన్నాయని, దీనిపై పటిష్టమైన చర్యలు తీసుకుని అరికట్టే విధంగా తమ వాణిని అసెంబ్లీలో ప్రస్తావించాలని తమ పదవులకు రాజీనామా చేసి గిరిజనులతో కలిసి పోరాటం చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎం పీపీ సూడిపల్లి కొండలరావు,గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు,ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు సీ హెచ్ రాజు,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వలసనైని లక్ష్మణ్ రావు గిరిజన మహిళ సం ఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సొం టేనీ హైమవతి,గన్నేరుపుట్టు మాజీ సర్పంచ్ ఎస్ లక్ష్మీ ప్రమీల, 1/70చ ట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్య క్షుడు ఉల్లి శివ శంకర్,కిల్లో వాసు తదితరులు పాల్గొన్నారు.

సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్‌కు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థిని హంసిని

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో 7 వ తరగతి చదువుతున్న ఎం.హంసిని ఈ ఏడాది ఫిబ్రవరి 4 వ తేదీన జరిగిన సుచిరిండియా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన 11 వ నేషనల్ ఒలింపియాడ్ పోటీల నందు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ కి ఎంపికైనదని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ వైస్ ప్రిన్సిపల్ ఎం. అపర్ణ తెలియచేసారు. ఈ విద్యార్థిని ఈ నెల 16 న తెలంగాణా రాష్ట్రం లో నాంపల్లి నందు రవీంద్రభారతీ ఆడిటోరియం నందు జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు తీసుకోనున్నదని ఆమె తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థిని ని విద్యా సంస్థల అధినేత సి.హెచ్. వి. కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సి.హెచ్. విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

వేసవిలో పశువుల యాజమాన్యంపై అవగాహన

విశాలాంధ్ర - కే.కోటపాడు : వేసవిలో పశువుల యాజ మాన్యం పై రైతులకు అవగాహన కలిగించారు. ఈ మండలం సింగన్న దొరపాలెంలో పశు సంవర్ధక సహాయ సంచాలకులు జి బైరాగి ఆధ్వర్యంలో బుధవారం పశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుగ్రాసం పెంపకం, పశువుల చూడి పరీక్షలు, గొడ్డుమోత పశువుల పరీక్షలు నిర్వహించారు. ఆయన వెంట పశువైద్య సహాయకులు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్నప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోని ఉలుమూరు గ్రామంలో మంగళ వారం కల్లూరి రామకృష్ణ తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది.. ఇంటిలో ఉన్న వారి సామాన్లు పూర్తిగా కాలి పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబానికి ఆశా సంస్థ కార్యదర్శి సయ్యద్ సుభాని అద్వర్యములో ఉలుమరు గ్రామం చేరుకుని అగ్ని కుటుంబాన్ని పరామర్శించి వారికి 5 వేల రూపాయల చెక్ ఆర్థిక సాయంతో పాటు తార్పలిన్ కవర్, దుప్పట్లు, బట్టలు ,గూంజ్ సహకారంతో డ్రై రేషన్ కిట్, బట్టల కిట్లు అదంజేయడం జరిగింది . ఈ భాదిత కుటుంబానికి మరికొంత మంది ముందుకు వచ్చి ఆర్థికంగా వస్తు రూపేణ సహాయం చేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా సంస్థ సంయుక్త కార్యదర్శి జట్వాటి వెంకటేష్ ఉలుమురు గ్రామపెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐదు శాతం రాయితీతో 30వ తేదీ లోపు ఆస్తి పనులు చెల్లించుకోవచ్చు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఈనెల 30లోగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు బకాయి ఉన్న ఆస్తిపన్ను దారులంతా సకాలంలో పన్నులు చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కనకారావు ఒక ప్రకటనలో కోరారు. మొదటి అర్ధ సంవత్సరము మరియు రెండవ సంవత్సరం సంబంధించి ఏక మొత్తము చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ నెల 30 తారీఖు లోపు మున్సిపల్ కార్యాలయంలో గాని, ఆన్లైన్లో గాని, సంబంధిత వార్డు సచివాలయాలలో గాని పన్నులు చెల్లించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. యూపీఐ పేమెంట్ కూడా చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సదరు ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలు పన్నులు చెల్లించాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

సమగ్ర భూసర్వే వేగవంతం చేయాలి : కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

విశాలాంధ్ర - మాకవరపాలెం : సమగ్ర భూసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అన్నారు. బుధవారం మాకవరపాలెం మండలం సీతన్న అగ్రహారం గ్రామంలో రీ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే ప్రకారం సరిహద్దు రాళ్లను పాతాలని సూచించారు. అలాగే మొదటి విడత సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో హెచ్‌వి.జయరాం, తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఒ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గెడ్డ కబ్జాకు స్కెచ్

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ రెవెన్యూలో స్థిరాస్థి వ్యాపారులు గెడ్డ వాగు కబ్జాకు స్కెచ్ వేసారు. తంతడి-అనకాపల్లి ఆర్ అండ్‌బి రోడ్డును ఆనుకుని సర్వే నెంబర్ 77కు చెందిన గెడ్డవాగు సుమారు 0.68 ఎకరాలు విస్తీర్ణం కలిగి ఉంది. పరవాడ స్మశాన వాటిక పక్కనున్న రాతి చెరువు నిండినపుడల్లా అలుగు పారి ఆ నీరంతా ఈ గెడ్డవాగు నుంచే పెదమొల్లోడు గెడ్డలోకి చేరుతుంది. అలాంటి గెడ్డవాగుపై కొందరు స్థిరాస్తి వ్యాపారుల కన్ను పడింది. వెను వెంటనే గెడ్డ కబ్జాకు పదును పెట్టారు. అందులో భాగంగా గెడ్డ అవతల రైతుల నుండి కొన్న భూములకు రహదారి నిమిత్తం చదును చేసారు. గెడ్డలో అడ్డుగా ఉన్న చెట్లను సైతం తొలగించి తమ భూముల్లోకి బాట వేసుకున్నారు. దశాబ్దాల కాలం నాటి గెడ్డవాగును కొంత వరకూ పూడ్చేసారు. స్థిరాస్తి వ్యాపారులు ఇంత బహిరంగంగా గెడ్డ కబ్జాకు పాల్పడినప్పటికీ అదికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడలేదు. వెంటనే అదికారులు స్పందించి ఆక్రమణకు పాల్పడిన స్తిరాస్తి వ్యాపారులపై చర్యలు తీసుకుని గెడ్డవాగును కాపాడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

నిరాడంబరుడు కుంజాబొజ్జికి ఘన నివాళులు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : భద్రాచలం మాజీ యం ఎల్ ఏ సిపిఎం తొలి తరం ఉద్యమ నేత, నిరాడంబరుడు కుంజా బొజ్జి 2వ వర్ధంతి నీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమర జీవి కుంజా బోజ్జి స్వగ్రామం మండలంలోని అడవి వెంకన్న గూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద సతీమణి లాలమ్మ పార్టీ నాయకులు కార్య కర్తలు కుటుంబ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సిపిఎం జెండాను ఎంపిపి కారం లక్ష్మి ఎగుర వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎన్నికయ్యారని ఆయన జీవితాంతం నిరాడంబరంగా గడిపారని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుబడారని ఏజెన్సీలో చిరస్మరణీయుడుగా నిలిచారని అమర జీవి కంజా బోజ్జీ ఆశయాలను కార్య కర్తలు ముందుకు తీసుకెళ్లాలనివారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పూనేమ్ సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చిన బాబు యం పి టిసి పూనేం ప్రదీప్ కుమార్, రమేష్ గూటాల శ్రీనివాస్ పోడియం శ్రీరామ మూర్తి గుండెపూడి లక్ష్మణ రావు తాతబాబురెడ్డి ఆత్మకూరు కాంతారావు వల్ల కృష్ణా రెడ్డి సోడే మల్లయ్య కుంజా కన్నయ్య చిక్కల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 29 వార్డు బీజేపీ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జి సమక్షంలో దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు నుండి బిజెపి దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి పల్లా చలపతి, సీనియర్ మహిళ నాయకురాలు పల్లా లక్ష్మీ, ఓమ్మి వెంకట అప్పారావు, పాల శ్రీనివాస్ బొట్టా రాజు తదితర నాయకులు 100 మంది కార్యకర్తలతో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అన్నీ శుభపరిణామాలే జరుగు తున్నాయని అన్నారు. ప్రజల్లో మార్పు కూడా కనిపిస్తుందని, ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీ విజయానికి, అభివృద్ధికి దోహదపడిన ప్రతి ఒక్క కార్యకర్తను కూడా చంద్రబాబు నాయుడు గుర్తిస్తారని, ఎవరు కూడా నిరుత్సాహం పడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ రాష్ట్రం నుండి మొట్టమొదట గెలిచే స్థానం దక్షిణ నియోజకవర్గమే అవుతుందని అది చంద్రబాబునాయుడు కి గిఫ్ట్ గా ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఉరుకూటి గణేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుహిన్ సిన్హా

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకోగా కార్యాలయ సిబ్బంది అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన చాంబర్లో బాధ్యతలు స్వీకరిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లా విశాఖపట్నంలో గ్రేన్ హౌస్ కమాండోగా, నర్సీపట్నం,చింతపల్లి ఏఎస్పీగా పనిచేసి జిల్లా ఏర్పడిన తర్వాత అల్లూరి జిల్లాలో అదనపు ఎస్పీగా,ఎడ్మిన్ గా పని చేశానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లాలో ఎస్పీగా తనకు నియమిస్తూ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని పోలీసు ఉన్నత అధికారులకు తనకు అప్పగించిన బాధ్యతలను విధినిర్వహణలో సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. గిరిజనులకు స్వయం ఉపాధి కల్పన కోసం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లతో సంప్రదించి పలు కార్యకలాపాలు నిర్వహిస్తామని అన్నారు. గిరిజనుల మనుగడకు తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పూల బొకేలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

మిషన్ వాత్సల్య దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మిషన్ వాత్సల్య స్కాలర్షిప్ పథకంలో చేరేందుకు, అనాధ, అభాగ్య పిల్లల నుండి దరఖాస్తులను గడువును ఈనెల 15 నుండి మరో నెల రోజులు పొడిగించి బాలల హక్కుల పరిరక్షణకు తోడ్పాటును అందించే చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ బాకా లవకుశ అన్నారు. పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మరింత మంది అనాధ, అభాగ్య పిల్లలకు ఈ పథకం చేరువ కావాలంటే గడువు తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలు, మండల తహశీల్దార్‌లు, విద్యాశాఖ అధికారులు, మునిసిపల్ శాఖ అధికారులు బాలలకు సంభందించిన వివిధ ధ్రువ పత్రాలు ఇప్పటికీ పెండింగ్ లో ఉండి అందించ పోవడం వల్ల అనుకున్న దరఖాస్తులు అందించలేక పోయారన్నారు. ఇదే విషయాన్ని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం,ఇతర ఉన్నతాధికారుల దృష్టికి ఇప్పటికే లేఖలు రూపంలో తెలియజేసినట్లు తెలిపారు. తమ ఫోరం వాదనను బలపరచి గడువును ప్రభుత్వం పెంచుతుందన్న వాదనతో ఉన్నామని లవకుశ అన్నారు.

స్వయం సహాయ సంఘాలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట : స్వయం సహాయక డ్వాక్రా మహిళలకు మూడవ విడత ఆసరా పథకంలో భాగంగా మండల కేంద్రంలో 33 పంచాయితీల 160 స్వయం సహాయక సంఘాల అర్హులైన 1896మంది అక్కాచెల్లెళ్లకు రూ 40 లక్షల 35 వేలను ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెక్కుల రూపంలో స్వయం సహాయ సంఘాలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్కచెల్లెళ్లకు బాసటగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయుత, విద్య దీవెన, రైతు భరోసా ,వసతి దీవేన, విద్యా దీవెన వంటి పలు పథకాలను అమలు చేస్తూ మహిళలకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కేబినెట్లో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ తో ప్రత్యేక చర్చ జరుగుతుందని చెప్పారు. వెనక్కి తీసుకొని పక్షంలో తమ పదవులకు రాజీనామా చేయడానికి కూడా వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు.జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని కూడా సీఎంతో సుప్రీంకోర్టులో అప్పిలు చేసి కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకెత్తున్నా మని కూడా ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలతో కలిసి పాలాభి షేకం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి రేగం లింగం, అల్లూరి జిల్లావెలుగు డిపిఎం వైకుంఠరావు, అరకు క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ కే కృష్ణారావు, మండల ఆర్ఐ రంగా రావు, వైస్ ఎంపీపీ ఓ ప్రియాంక, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి ఓ సామ్యూల్,మాజీ వైస్ ఎంపీపీ రవిప్రసాద్, స్థానిక సర్పంచ్ వెంకటపూర్ణిమ, సర్పంచ్ సాంబ, వేలుగు ఏపీఎం చిన్నారావు, వెలుగుసిబ్బంది, మండలసమైక్య, వివోలు, వైసిపిపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత : డాక్టర్ కందుల నాగరాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ముస్లిం మైనార్టీలకు జనసేన పార్టీ ప్రాధాన్యతనిస్తుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాటికి కార్యక్రమం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నియోజవర్గంలో పలు మసీదులను, దర్గాలను సందర్శించినట్లు చెప్పారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని వివరించారు. రాజ్యాధి కారంలో అందరిని కలుపుకుని వెళ్లిపోయే పార్టీ జనసేన మాత్రమేనని ఆయన చెప్పారు. ముస్లిం మైనార్టీలకు జనసేన పార్టీ మరింత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం జనసేన పోరాటం చేస్తుందని చెప్పారు. పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం జనసేన నాయకులు, వీర మహిళలు, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉద్యోగ ఉపాది లక్ష్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విద్యార్థులకు విద్య... ఉద్యోగం...ఉపాధి కల్పించి వారి ఉజ్వల భవిష్యత్‌కి బాట వెయ్యడమే మా బాధ్యత అని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ ఛైర్మన్ సత్యనారయణ అన్నారు. విశాఖ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీలో సర్వజ్ఞ సంస్థ ఆధ్వర్యంలో నెం 1 ఓటిటి సారథ్యంతో ఏప్రిల్ 28న నరవలో గల మా కాలేజీలోని విశాల ప్రాంగణంలో దేశ స్థాయి పెట్టుబడి దారులు, వెంచర్ క్యాపిటలిస్టు , అంతర్జాతీయ స్థాయి నిపుణులు, విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులు,మంత్రులు, ఎం ఎస్ఎమ్ఈ ముఖ్య అధికారులు, బ్యాంకు అధికారులు, యువఔత్సాహికుల పారిశ్రామిక వేత్తలతో నెం వన్ స్టూడెంట్స్ దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని దానికి సంబంధించిన పోస్టర్ ని కళాశాలలో బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ సంస్థ సీఎండీ మంచాల సాయి సుధాకర్ నాయుడు, సీఈఓ డా. దోలేనాథ్ మాట్లాడుతూ. విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించడానికి సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకాన్ని నిరుద్యోగులకు ఉపాధి కల్పించటం కోసం ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పథకానికి అవసరమైన సహాయ సహకారాలను సర్వజ్ఞ సంస్థ అందిస్తుందన్నారు. ఆసక్తి కలిగినవారు రెజిస్ట్రేషన్ కోడ్ పాస్ ల కోసం వాట్సప్ ద్వారా 93925 02849 ఈ నంబర్ల సంప్రదించాలని కోరారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర- పెదబయలు : మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో పోలీస్ అధ్వారంలో మెగా మెడికల్ క్యాంప్ వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన అతి మారుమూల పంచాయితీ ఇంజరి హెడ్ క్వార్టర్ లో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ సత్యనారాయణ,పెదబయలు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి మనోజ్ కుమార్ మెగా వైద్య శిబిరం నిర్వహించగా ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా ఏ ఎస్ పి శివ కిషోర్ హాజరై ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ,యువత చదువుపై దృష్టి సారించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం పరుచుకొని జీవితంలో స్థిరపడాలని మావోయిస్టుల వైపు సంఘవిద్రోహశక్తుల వైపు పెడ ద్రోరాణిలా వైపు వెళ్లకూడదని సూచించరు స్వాతంత్రం వచ్చి 75ఏళ్ల అయినా, గ్రామల సమస్యలు పరిష్కరించబడలేదని మావోయిస్టుల ప్రభావం వల్ల అభివృద్ధి కుంటుపడి ఉండేదని,ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించుట వలన ఈరోజు మార్కెట్లో వెళ్లి స్వేచ్ఛగా కొనుగోలు విక్రయాలు జరుపుకుంటున్నారని,, యువకులకు చదువు విషయంలో ఏ అవసరమైన మా శాఖకు తెలియ పరచాలని కోరారు,ఎవరైనా వ్యాపార కొరకు లోన్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఎస్ పి చేతులు మీదుగా ఆటలా పోటీల కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఆట దారులకు ఉచితంగా టీ షర్టులు పంపిణీ చేశారు,ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించుటకై కార్పొరేట్ వైద్యం మందులు సుమారుగా 500 మందికి పంపిణీ చేశారు, సిఆర్పిఎఫ్ బెటాలియన్198 ఏపీఎస్పీ బెటాలియన్ కామెండెడ్ ఉదయ్కుమార్ చేతుల మీదుగా దోమతెరలు ఖరీదైన మందులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఇంజరి సర్పంచ్ గెమ్మెలి, జాన్, గిన్నెల కోట సర్పంచ్ సాగేని శ్రీను, జామిగూడ వైస్ సర్పంచ్ తెర్రె వెంకట్రావు మాజీ ఎంపీటీసీ సభ్యులు,చిట్టిబాబు పాల్గొన్నారు.

కల్పనా కుమారి నిబద్ధతగల అధికారి : కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఎంతో నిబద్ధత కల అధికారి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అభినందించారు. ఇప్పటి వరకు అనకాపల్లి జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కల్పనా కుమారి బదిలీపై సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బదిలీపై వెళ్తున్నందున మంగళ వారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ వారు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కొత్తగా ఏర్పడిన రోజున తనతో పాటు కల్పనా కుమారి జేసీగా వచ్చారని, అంతకుముందు కర్నూలు జిల్లా జేసీగా పని చేస్తున్నప్పుడు తనకు పరిచయం ఉందని చెప్పారు. ఆమె కష్టతరమైన పనులను కూడా సులభంగా పరిష్కరించే వారిని, జిల్లాలో రీ సర్వే వేగంగా ఎందుకు ఆమె కృషి మూలమని చెప్పారు. మద్యపానం మాన్పించేందుకు "విముక్తి", స్వాబిమాన్ కార్యక్రమాల అమలులో ఎంతో చొరవ చూపించారన్నారు. ఆమె పని విషయంలో ఎంతో కోపంగా ఉంటారని చాలామంది చెప్పారని కానీ కోపం అనేది పరిపాలనలో భాగమని అన్నారు. కల్పనా కుమారి మాట్లాడుతూ .అనకాపల్లి జిల్లాలో జేసీగా పని చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు గ్రామీణ జిల్లాలో ఎన్నో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని పనిలో తనకు సహాయ సహకారాలు అందించే వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అన్ని చోట్ల కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని చెప్పారు. సమావేశంలో డిఆర్ఓపి వెంకటరమణ ఆర్డీవో చిన్ని కృష్ణ, ఎస్ డిసి అనిత, డ్వామ పిడి సందీప్, ఆర్ ఎస్ ఏ అధ్యక్షులు మాడుగుల తాసిల్దార్ రత్నం, సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఆర్డిఓ కృష్ణ జయ రాం ఇతర రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు సిపిఓ రామా రావు, డిపిఓ శిరీష రాణి, మత్స్య శాఖ డిడి లక్ష్మణరావు డీఈవో మహాలక్ష్మమ్మ ఎస్ డి సిలు రమామణి, జ్ఞాన వేణి జిల్లాలోని అన్ని మండలాలు తాసిల్దారులు డిప్యూటీ తాసిల్దారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృధాగా పోతున్న త్రాగునీరు.. పట్టించుకునే వారే లేరు

సక్రమంగా త్రాగునీరు అందక గ్రామస్తులు ఆవేదన

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని బుడతల వేనం గ్రామం నుంచి డైలీ నగర్, చుంచుంపూడి గ్రామాలకు పైపుల ద్వారా అందిస్తున్న త్రాగునీరు పైపులు మరమ్మత్తులకు గురవడంతో నీరు వృధాగా పోతుంది. విజయనగరం జిల్లా ఎస్.కోట నుంచి అరకు, పాడేరు, చింతపల్లి, కేడీపేట, కాకరపాడు, రాజవొమ్మంగి మీదుగా విజయవాడ వెళ్లే జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా పని చేసే క్రమంలో కార్మికులు పైపును పొడవడంతో త్రాగునీరు వృధాగా పోతుంది. దీంతో డైలీ నగర్, చుంచుంపూడి గ్రామాలకు సక్రమంగా నీరు అందకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చింతపల్లి మేజర్ పంచాయతీ పాలకవర్గం సభ్యులు త్రాగునీరు సమస్యలపై దృష్టి సారించకపోవడం బాధాకరమైన విషయమని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. పైపును మరమ్మత్తు పనులు చేపట్టి తమ రెండు గ్రామాలకు సక్రమంగా త్రాగునీరు అందించాలని డైలీ నగర్, చుంచుంపూడి గ్రామస్తులు కోరుతున్నారు.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి ఈఏఎస్ శర్మ

విశాలాంధ్ర - విశాఖ : భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 'కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు -అమలు' పై విజయవాడలో గురువారం చర్చా వేదిక ఏర్పాటు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి ఈ ఏ ఎస్ శర్మ స్వాగతించారు. విశాఖలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో... 2006 లో భూమిలేని పేదలకు భూ పంపిణీపై ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసి, సిఫార్సులు చేయాలని, కోనేరు రంగారావు ఆధ్వర్యంలో కమిటీని నియమించిందని అన్నారు. కమిటీ ఆ విషయాలను కూలంకుషంగా అధ్యయనం చేసి అతి ముఖ్యమైన 104 సిఫార్సులు తో విపులమైన రిపోర్టును ప్రభుత్వానికి అందించినా, ఆ సిఫార్సులను అమలు చేయడంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, తరువాత వచ్చిన ప్రభుత్వాలు కాని చిత్త శుద్ధి చూపించలేదని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామ రెవెన్యూ రికార్డుల పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూములు, సీలింగ్, మిగులు, ఇనాం భూములలో తరతరాలుగా సాగుచేస్తున్న భూములు లేని చిన్నకారు రైతుల పేర్లు, కౌలు చేస్తున్న రైతుల పేర్లు రికార్డులలో చాలా చోట్ల రెవెన్యూ అధికారులు చూపించడంలేదని అన్నారు. డిజిటల్ రికార్డులు ప్రవేశపెట్టిన తర్వాత రెవెన్యూ అధికారులకు పేర్లు తారుమారు చేయడం ఇంకా సులభ మైందన్నారు. సమాజంలో అణిచివేతకు గురైన చిన్నకారు రైతులు కోర్టులను ఆశ్రయించలేరని అన్నారు. ఉన్నతాధికారులు గ్రామాలకు వెళ్లి నిస్సహాయులైన ప్రజలను కలిసి, వారు సాగుచేస్తున్న భూములను స్వయంగా చూస్తే, నిజానిజాలు బయట పడతాయన్నారు. కానీ అటువంటి ఆసక్తి చూపించే అధికారులు అరుదుగా ఉన్నారని తెలిపారు. కోనేరు రంగారావు కమిటీ భూ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సభలకు ప్రాముఖ్యత ఇవ్వాలనడానికి, ఇదే కారణమన్నారు. తెలుగు రాష్ట్రాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో, పీసా చట్టం వర్తిస్తుందని, ఆ చట్టం క్రింద భూ పంపిణీ విషయంలో, ప్రోజెక్టుల విషయంలో, గ్రామ సభల ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉందని చెప్పారు. అలాగే ఇతర అటవీ ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం వర్తిస్తుందని చెప్పారు. ఆ చట్టం క్రింద కూడా, అడవుల్లో తరతరాలుగా పోడు చేస్తున్న చిన్నకారు వ్యవసాయ దారులకు గ్రామసభల అనుమతి తో వ్యక్తిగత పట్టాలు ఇవ్వాలని కోరారు. అక్కడి అటవీ సంపద అనుభవిస్తున్న గ్రామాలకు ఉమ్మడి పట్టాలు ఇవ్వాలన్నారు. కానీ పీసా చట్టం, అటవీహక్కుల చట్టం అమలులో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ఈ రెండు రాష్ట్రాలలో లక్షలాదిమంది వ్యవసాయం మీద ఆధారపడే పట్టాలు లేని చిన్నకారు రైతులు ఉన్నారని తెలిపారు. వారికి కోనేరు రంగారావు కమిటీ సిఫారసులకు అనుగుణంగా ప్రభుత్వం భూములను వారి సమక్షంలో సర్వే చేయించి, పట్టాలను అందజేయాలని కోరారు. మూడు నాలుగు సంవత్సరాల వరకు వారికి కావలసిన పూర్తి సహాయాన్ని అందించాలని సూచించారు.

ఈ విషయాలను వ్యవసాయ కార్మిక సంఘం విపులంగా చర్చించి భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమం మీద నిర్ణయాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అటువంటి కార్యక్రమంలో చిన్నకారు రైతులు గ్రామ స్థాయిలో పాల్గొనడం అవసరమని అభిప్రాయపడ్డారు.

మెనూ పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - దేవీపట్నం : జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రతి పేదవాడు ఆకలి మరణాలు సంభవించకుండా తగు చర్యలు తీసు కోవడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో 11 మండలాలకు సంబంధించిన సివిల్ సప్లై అధికారులతో. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో 11 మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులతో. అన్ని మండలాలకు సంబంధించిన ఐసిడిఎస్ సిడిపిఓ లతో. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన సూపర్వైజర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ హాస్టల్స్. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు. గర్భిణీ స్త్రీలకు. ఆశ్రమ గురుకుల పాఠశాలలు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు. మండల పరిషత్ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం పక్కాగా నిర్వహించే విధంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాపరెడ్డి. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహిస్తున్న భోజన పథకాలకు అన్ని నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని అదేవిధంగా ఎక్స్పైర్ అయిపోయిన నూనె.పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు సరఫరా చేయరాదని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల పదో తారీకు నుండి 12వ తారీకు వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని చింతూరు డివిజన్. రంపచోడవరం డివిజన్ లోని నాలుగు జిసిసి డిఆర్డిపోలు. ఒక యం డి యు వాహనము రెండు మండల్ లెవెల్ స్టాక్ పాయింట్లు. 11 అంగన్వాడి కేంద్రాలు. ఆరు వివిధ పాఠశాలలు. 17 వివిధ వసతిగృహాలను 8 మండలాలలో 41 సెంటర్లను ఈ మూడు రోజులలో పర్యటించి పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో సుమారు ఒక కోటి 46 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులు నాలుగు కోట్ల 26 లక్షల మంది ఈ రేషన్ ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్ . జిల్లా సివిల్ సప్లై అధికారి ఆర్. శివ ప్రసాద్. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సూర్యలక్ష్మి .గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్. డి ఎం ఓ గణేష్ కుమార్. ఏ డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ అనూష .ఏఎంఓ. సి.శ్రీహరి. జిసిసి డివిజనల్ మేనేజర్. జి పార్వతీశ్వరరావు. సిడిపివోలు సంధ్యారాణి. ప్రసన్నకుమారి. మండల విద్యాశాఖ అధికారులు యం. సత్య నారాయణ దొర. మల్లేశ్వరరావు. ఏటిడబ్ల్యూఓ రామ తులసి. జిసిసి మేనేజర్లు. ముర్ల నాగరాజు రెడ్డి. విజయలక్ష్మి. సిడిపిఓలు. అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ప్రభుత్వం పక్కాఇళ్ళు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : అగ్ని ప్రమాదంలో ఇళ్లతో పాటు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పక్కాఇళ్ళు మంజూరు చేయాలని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలం లోని పెదమాకవరం పంచాయతీ గానుగుల గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిళ్లు దగ్ధమై కట్టు బట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలను తెదేపా రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబు, రైతు సంఘం రాష్ట్ర నేత భీమరాజు, తదితర పలువురు నేతలు పరా మర్శించారు. బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు దుస్తులతో పాటు కొద్దిపాటి ఆర్థిక సాయాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగలడం బాధాకరమన్నారు.

పాల్తేరు లో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర - పాయక రావుపేట రూరల్ : మండలం లోని పాల్తేరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు వెంకటేశ్వరరావు, పార్టీ నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, సచివాలయం మండల కన్వీనర్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఎం.ఎల్.ఓ కాకాడ కృష్ణ , దేవవరపు శ్రీనివాసరావు, విశ్వనాధుని బద్రి నారాయణ, మాజీ సర్పంచ్ దేవవరపు అప్పలరాజు, అడపా వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు గోనెల శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్స్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథక ఫలాలు అర్హులైన పిల్లలందరికీ అందాలి

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - జీకే వీధి : మిషన్ వాత్సల్య పథక ఫలాలు అర్హులైన 18 ఏళ్ల లోపు నిర్భాగ్యులు, అనాధలైన పిల్లలందరికీ అందాల్సిన భాధ్యత ఐసిడిఎస్ సిబ్బందిపై ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపీసిఆర్) సభ్యుడు గొండు సీతారాం అన్నారు. ఇటీవల దేశ వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ అధికారులు,వార్డుల సచివాలయాలు ప్రతినిధులుతో బుధవారం మండలంలోని ఆర్ వి నగర్, శాంతి సాధన పాఠశాల సమావేశ మందిరంలో ఐసిడిఎస్,అంగన్వాడి కార్యకర్తలు,జి.కే.వీధి సిడిపిఓ లక్ష్మి దేవి తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీతారాం ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా అందిన దరఖాస్తులు ఎన్ని,పరిశీలన జరిపినవి, జరపాల్సినవి ఎన్ని,అనాధ,నిర్భాగ్య పిల్లలు దరఖాస్తుతో జత పర్చాల్సిన జనన ధృవీకరణ పత్రాలు మంజూరులో గ్రామ పంచాయితీ అధికారులు సహాయ సహకారాలు, విద్యార్హత పత్రాలు మంజూరులో మండల, జిల్లా విద్యా శాఖాధికారులు సమన్వయం, మండల తహశీల్దార్ లు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం,అలసత్వం ప్రదర్శిస్తున్నారా, పిల్లలు పేరున బ్యాంక్ అకౌంట్లు తెరవడంలో ఆయా బ్యాంకుల సిబ్బంది ఎంతవరకు సహకరిస్తున్నారు, ప్రతీ గడప గడపకు ఈపథకం అమలుపై ప్రచారం నిర్వహించడంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ అధికారులు, సూపర్ వైజర్ లు,అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు పని తీరుపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బృహత్తర పథకాన్ని అమలు చేయనున్నాయని, వీటి ఫలాలు అర్హులైన వారికి అందేలా అన్ని శాఖల సమన్వయంతో అడుగులు వేయాలని సూచించారు.

ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : హౌస్ కీపింగ్, కుకింగ్, కేర్ టేకర్ శిక్షణ తో పాటు గల్ఫ్ దేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు లోపు గల మహిళా అభ్యర్దుల నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి టీ .చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం లో భాగం గా రాష్ట్రం లో మూడు చోట్ల తూర్పు, పశ్చిమ, గోదావరి , కడప జిల్లాలో హౌస్ కీపింగ్, కుకింగ్ , కేర్ టెకర్ అంశాలపై శిక్షణ ప్రారంబించింది. ఈ శిక్షణ లో భాగముగా విదేశాలలో అనుసరించే మత పరమైన సంస్కృతులు, వారి పద్దతులు, అలవాట్లు విధానాలు తో పాటు ఆయా దేశాల చట్టాల గురించి అవగాహన కల్పించడం తో పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం వీరికి గల్ఫ్ దేశాలలో ఉపాధి చూపించడం జరుగుతుంది.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - మాకవరపాలెం : ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ ఈబిసి నేస్తం ప్రారంభమైన నేపథ్యంలో తామరం గ్రామ సచివాలయం వద్ద లబ్ధిదారులైన మహిళలు బుధవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లక్ష్మీ, శ్రీధర్, నాయకులు హరిబాబు, ఉప సర్పంచ్ ప్రసాద్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నారాయణరావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వే ఎస్సై షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. గుల్లిపాడు నుండి తుని వైపు వెళ్ళు గూడ్స్ ట్రైన్ లోకో పైలట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్ ట్రాక్ పైకి వచ్చి దాటే ప్రయత్నం చేస్తుండగా రైలు ఢీకొనడంతో బలమైన గాయాలతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వయస్సు 45 సంవత్సరాలు కలిగి, నిక్కర్ ధరించి, వంగ పువ్వు, సిమెంట్ రంగు అడ్డుగడులు టీ షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడు వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేనందున మృతదేహాన్ని తుని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి మార్చురీ రూమ్ నందు భద్రపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తుని గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు.

గిరిజన ప్రాంతానికి వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - కొయ్యూరు : గిరిజన ప్రాంతానికి వైసీపీ ప్రభుత్వం ఏం మేలు చేసిందని జగనన్నే మా భవిష్యత్తు అంటూ ప్రజల వద్దకు వెళుతున్నారని పాడేరు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. కొయ్యూరు మండలం డౌనూరు మూలపేట పంచాయతీలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు. మన్య ప్రాంతానికి ఏం మేలు చేశారని జగనన్నే మా భవిష్యత్తు అంటూ సంకలో సంచులు పెట్టుకొని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు వేయటం ఏంటో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేసిన మేలు ప్రజలు చెప్పుకోవాలి తప్పితే ఇలా ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి డబ్బాలు కొట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి రాష్ట్రానికి భవిష్యత్తు ఎలా అవుతాడని, ఇదేం కర్మ మనం రాష్ట్రానికిఅని ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. జీవో నెంబర్ 3 రద్దు తో గిరిజనులకు తీరని అన్యాయం చేశారని, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేయటం ఏంటో అర్థం కావడం లేదని ఆమె ఆరోపించారు. ప్రజలను నిలువునా ముంచేస్తున్న ఇలాంటి వ్యక్తికి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఈశ్వరి పిలుపునిచ్చారు.

నియోజకవర్గానికి మూడవ స్థానం

అందరి సమిష్టి కృషి ఫలితం గానే బద్రి బదులు ఇదేం కర్మ మనం రాష్ట్రానికి కార్యక్రమాలు చేపట్టడంలో పాడేరు నియోజకవర్గానికి మూడవ స్థానం దక్కిందని ఈశ్వరి తెలిపారు. పార్టీ కార్యక్రమాలను అమలు పరచడంలో కొయ్యూరు మండలం టాప్ టెన్ లో నిలవడం ఆనందంగా ఉందని నియోజకవర్గాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలు అమలులో నియోజకవర్గానికి సముచిత స్థానం దక్కినందుకు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరుని మండల తెదేపా నేతలు సాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ దొరబాబు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి మండల మహిళా నేతలు సత్యవతి వరలక్ష్మి రాజేశ్వరి రత్నం సన్యాసిరావు వెంకటేశ్వర్లు తదితర పలువురు నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో నూతన విప్లవం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పాడేరు శాసన సభ్యురాలు కొట్ట గుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చౌడుపల్లి గ్రామ సచివాలయం-1, చౌడపల్లి గ్రామ సచివాలయం-2 లను స్థానిక సర్పంచ్ లలిత, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజులమ్మ, అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్ లతో కలిసి బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పరిపాలనంత ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావడంలో భాగంగా ఈ గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్వరాజ్యం, ప్రజల వద్దకే పాలన దిశగా ఎప్పుడైతే ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేస్తారో అనాడే ప్రజలకు నేరుగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని చేసిన సూచన మేరకు ఈ రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి గ్రామ సచివాలయ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఏర్పాటు చేసి కొత్త శకానికి నాంది పలికారని తెలిపారు. ప్రతి 2000 మంది ప్రజలకు ఒక గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు అక్కడ కల్పించి ప్రజలకు మేలైన పాలన అందిస్తున్నటువంటి ప్రభుత్వం తమదని చెప్పారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఇంతకు మించినటు వంటి ఉత్తమ పాలనను అందించేందుకు వైకాపా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. మనమంతా జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, స్థల దాతలు. ఉగ్రంగి కళ్యాణి. సాగిన వీరన్న పడాల్, మాజీ సర్పంచ్ రఘునాథ్, ఎంపిటిసి లోవరాజు, నూకరాజు, గంగన్న పడాల్, కరుణ నిధి, గంగన్న దొర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ సేవే - మాధవ సేవ

విశాలాంధ్ర - చోడవరం : మానవ సేవే - మాధవ సేవ అను శుభ సంకల్పంతో స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బాట సారులకు, పాదచారులకు ప్రారంభించిన మజ్జిగ వితరణను బుదవారం కొత్త ఎస్సై కె.సూర్యనారాయణ ప్రారంభించారు. స్థానికులు, కీర్తి శేషులు అయిన శొంఠి నాగేశ్వరరావు మాస్టారు జ్ఞాపకార్థం వారి కుమారుడు డాక్టర్ శొంఠి వాసుదేవరావు (లండన్) అను ప్రవాసాంధ్రులు మజ్జిగ వితరణకు ఆర్థిక సహాయం అందించారని ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. మండు వేసవిలో బాట సారులకు, ప్రజల దాహార్తిని తీర్చడం కనీస మానవ ధర్మం అని, దాతలు, భక్తులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని వేసవి కాలం పూర్తి అయ్యే వరకు కొనసాగిస్తామని చలపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ. ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, బాల గణపతి సేవా సంఘం సభ్యులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు జరిపి ఎరువులు వాడకాన్ని తగ్గించండి

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో వేములవలస రైతు భరోసా కేంద్రంలో ఉదయం గ్రామ వ్యవసాయ ఉద్యాయన సహాయకులుకు, మండల, డివిజన్ అధికార్లకు, జిల్లా స్థాయి మట్టి పరీక్ష శిక్షణ ఇవ్వడం జరిగింది..అనంతరం క్షేత్ర స్థాయి లో రైతులు సమిక్షం లో మట్టి నమూనా సేకరణ విధానాన్ని క్లుప్తంగా వివరించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి మాట్లాడుతూ భూసార పరీక్షలు అనుసరించి ఎరువుల వాడకం ను తగ్గించి నన్యమైన అధిక దిగుబడులు సాధించాలి అంటే ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం వుంది. ఈ కార్యక్రమం లో భిమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి. విజయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యవసాయ గ్రామ సహాయకులు విధిగా క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించాలి అని అదే విధంగా భూసారం పరిరక్షణలో ప్రతి రైతు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో కెవికె కొండెంపుడి శాస్త్రవేత్తలు పాల్గొని భూసార పరీక్ష ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమం లో ఉద్యయనశాఖ అధికారి మన్మధరావు ,జిల్లా శిక్షణ అధికారి సిహెచ్.సుబ్రమణ్యం, జిల్లాలోని ఎడిఎలు మానిక్యంబిక, దేవీ మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ఊపిరి : శాసనసభ్యులు కన్నబాబు

విశాలాంధ్ర - మునగపాక : ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ఊపిరి అని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నారు.మండలంలో నాగులాపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలపై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే వారి వివరాలు సేకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, మళ్ళ ఉమామహేశ్వరరావు, జామి వీరారత్నం (చినమ్మలు), మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపీటీసీ మళ్ళ కాశీ సురేష్, వాడ్రపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, యల్లపు భాస్కరరావు, కాండ్రేగుల జగన్, మళ్ళ సూరప్పారావు, మద్దాల నాగప్పారావు, సుందరపు తాతాజీ, కోనపల్లి రామ మోహనరావు, కాండ్రేగుల కిరణ్,అరిగా శ్రీనివాసరావు, చదరం నాయుడు, దొడ్డి వరహ, బొద్దపు శ్రీరామమూర్తి, ఎంపీటీసీ బొడ్డేద బుజ్జి, బొడ్డేద బుజ్జి (నాగులాపల్లి), శరగడం వెంకటేశ్, అన్ని శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

విశాలాంధ్ర - దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో బుధవారం సచివాలయం కన్వీనర్ కందుల బాబ్జీ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం వైసీపీ మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన నవ రత్నాలు సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంట వివరిస్తూ మా బతుకులు మారాలంటే మళ్ళీ నువ్వే అధికారంలోకి రావాలి జగనన్న అనే నినాదం ను పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లారు ముఖ్యంగా రైతులు మహిళలు బడుగు బలహీన వర్గాలకు చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు ఇంటింటికి తిరుగుతూ మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్ల ను ఇంటింటికి అంటించారు ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి గారపాటి మురళి కృష్ణ జెడ్పిటీసీ శీరసం సత్యవేణి సర్పంచ్ కారం కృష్ణ దొర గండి పోచమ్మ ఆలయ ఛైర్మెన్ కట్టా సత్యనారాయణ గొర్రెల గోపి తదితరులు పాల్గొన్నారు.

గిరి పుత్రులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం తగదు.

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు సీతారాం

విశాలాంధ్ర - చింతపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరి పుత్రుల కోసం అందిస్తున్న పౌష్టిక ఆహారం వారికి అందించడంలో నిర్లక్ష్యం తగదని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. బుధవారం చింతపల్లి జికే వీధి మండలాల పర్యటనకు వచ్చిన ఆయన ముందుగా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక ఏ సీ డి పి ఓ రామలక్ష్మి సూపర్వైజర్లు రమ్య లతో కలిసి సాయి నగర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడి సరుకులను నిల్వలను తనిఖీ చేశారు. పిల్లల హాజరు పట్టిక సరుకుల నిల్వ పుస్తకాలను తనిఖీ చేసి 14 మంది పిల్లలకు పదిమంది మాత్రమే ఉండగా, నలుగురు పిల్లలు ఎందుకు రాలేదని అంగన్వాడి కార్యకర్త, ఆయాలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అంగన్వాడి కేంద్రాలను రోజువారి తనిఖీలు నిర్వహించకపోవడం కారణంగానే అంగన్వాడి కార్యకర్తలు పిల్లలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందించలేకపోతున్నారని సంబంధిత అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఏ సి డి పి ఓ ఎం రామలక్ష్మి సూపర్వైజర్ రమ్య అంగన్వాడి కార్యకర్త జివి రాశీ, ఆయా, పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి

విశాలాంధ్ర - కొయ్యూరు : సంపూర్ణ పౌష్టి కాహారంతో అనారోగ్యాలను తరిమికొట్టవచ్చునని కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి తెలిపారు. కొయ్యూరు మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సిడిపిఓ విజయకుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు గర్భిణీ బాలింతలకు పోషక విలువలు తెలిసే విధంగా చిరుధాన్యాలు వివిధ పోషక ఆహార పదార్థాల విషయమై వివరించేందుకు వీలుగా ఈ పోషణ వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అంగన్వాడీల ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులు, కిషోర బాలికలకు పోషక విలువలతో కూడిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని తెలిపారు. పోషక విలువలను అందరికీ అర్థమయ్యేలా పోషణ వేడుకల ద్వారా వివరించారని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ వేడుకల్లో వైద్య సిబ్బంది వెలుగు సిబ్బంది ఆయా అంగన్వాడీల కార్యకర్తలు, ఆయాలు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన అమ్మవార్ల పండుగలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి అనుపు మహోత్సవం, కంచుమాంబ పండుగ ఘనంగా నిర్వహించారు. నెల్లిముక్కులో పెంటమాంబ అమ్మవారు గ్రామ దేవతగా 14 గ్రామాలకు చెందిన భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవార్లకు ధూప,దీప నైవేద్యలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నెల్లిముక్కు గ్రామ పంచా యతీ పెద్దలు, దొడ్డి పెద్దలు,నెల్లిముక్కు యూత్ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీల సారథ్యం లో గత 15 రోజులుగా జరుగుతున్న పండగ సంబరాలు మంగళవారం కంచుమాంబ అనుపుమహోత్సవం తో ముగిశాయి. ఈ కార్యక్రమల్లో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, గురుమూర్తి రెడ్డి లతో పాటు జివిఎంసి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్టీలుప్లాంట్ నిర్మాణానికి మ గ్రామాల్లో ఉన్న ఇల్లు,భూములు ప్రభుత్వానికి ఇచ్చి నిర్వాసితులం అయ్యామని, నాటి నుండి వరకు మ ఊర్ల గ్రామ దేవతలకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తూ,పండుగలు జరుపుకుంటున్నమని శ్రీ పెంటమాంబ జాతరమహోత్సవాలు అందరి సహకారంతో ఘనంగా జరుపుకొన్నామని, స్టీలుప్లాంట్ ప్రభుత్వరంగం లో కొనసాగే విదంగా చూడాలని అమ్మవార్లకు మొక్కు కున్నామని,కేంద్ర ప్రభుత్వం స్టీలుప్లాంట్ ప్రవేటీకరణ ప్రయత్నాలను విరమించి నిధులు,బొగ్గు గనులు ఇచ్చి స్టీలుప్లాంట్ ను ఆదుకోవాలని ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొండేసి సత్యవతి, పులి రామణరెడ్డి,గొండేసి మహేశ్వర రెడ్డి, అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి, నామాల పెంటయ్య, అప్పలరాజు,పులి రాజా,పిట్ట బాంబ్,గురునాథ్ రెడ్డి, నిలాపు అప్పన్న మర్దుపుడి పరదేసి,గంట్యాడ గురుమూర్తి,సుమన్ రెడ్డి,కొరిబిల్లి అప్పారావు, గోవింద్, ఈశ్వరరావు,పెంట రావు తదితరులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.